
RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 17 బుధవారం సంపుటి : 28 సంచిక : 79



## 18 నుంచి నామినేషన్లు స్వీకరణ

- సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

2 లో

# మార్కాపురం ప్రజలకు అండగా ఉంటా...

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా



### - 20,21 వ వార్డుల్లో అట్టహాసంగా అన్నా ప్రచారం

అగ్ని న్యూస్,మార్కాపురం: ముఖ్యమంత్రి జగనన్న అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలందరికీ తోడుగా ఉంటూ మార్కాపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు.మంగళవారం మార్కాపురం పట్టణంలోని 20, 21 వ వార్డుల్లోని పలువీధుల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా వీధుల్లోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న పాలనలో అందించిన మంచిని వివరించి కరపత్రాలను అందచేశారు. అనంతరం ప్రజలను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు.

2 లో

## మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మాజీ సైనికుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు





అగ్ని న్యూస్,గిద్దలూరు: మనందరి ప్రభుత్వం రాగానే మాజీ సైనికుల సమస్యలను, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకునివెళ్తానని గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున రెడ్డి అన్నారు.గిద్దలూరు నియోజకవర్గ మాజీ సైనికులతో గిద్దలూరు పట్టణంలోని రంగారెడ్డిపల్లె రూట్ లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం కుందూరు నాగార్జున రెడ్డి అధ్యక్షతన

2 లో

## సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇద్దాం..తాటిపర్తి



మిగతా 2 లో

# 18 నుంచి నామినేషన్లు స్వీకరణ

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18 వ తేదీ నుండి నామినేషన్లు ప్రారంభమవుతాయని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. మార్కాపురం లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో 18 వ తేది నుంచి 25వ తేదీ వరకు నామినేషన్స్ స్వీకరిస్తామనితెలిపారు. 26న నామినేషన్ల పరిశీలన, 29వ తేదీసాయంత్రం 3 గంటల లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్కు ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.

# మార్కాపురం ప్రజలకు అండగా ఉంటా... నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా



ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే జగనన్నకు ఓటు వేయాలని కోరారు. జగనన్న విద్య,వైద్య రంగాలను ఉన్నత స్థాయిలో నిలిపేందుకై పక్కా ప్రణాళికతో ముందుకు సాగారన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం విద్య కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయకూడదని, అప్పుల పాలు కాకూడదనే తలచి అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు తీసుకురావడమే కాక విద్యార్థి వేసుకునే యూనిఫాం నుంచి పుస్తకాల వరకు అన్ని ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఆంగ్ల భాషను పాఠశాల స్థాయినుంచే విద్యార్థులకు అందించడం ఎంతో మంచి నిర్ణయమన్నారు. వైద్య రంగంలో కూడా ఒక విప్లవాత్మక మార్పు తెచ్చారన్నారు. ప్రతి పంచాయతీ లోనూ విలేజ్ క్లినిక్ఏర్పాటు చేయడంతో పాటు ఫ్యామిలీ డాక్టర్ విధానం అందుబాటులో ఉంచారన్నారు. వీటితో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉన్నారన్నారు. కానీ ప్రతి పక్షాలు, పచ్చ మీడియా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వం పై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న చేసిన మంచిని గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరో మారు జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందా మన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు భవిష్యత్తు కోసం ఆలోచించి, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. అనంతరం పలువురు మహిళలు ఎమ్మెల్యే అన్నాకు హారతులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయా వార్డులోని పలువురు వైసీపీ నాయకులు, వైసీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ఎమ్మెల్యే అన్నాను గజమాలతో ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో వైసీపీ ముఖ్య నాయకులు చాతరాజుపల్లి అంజమ్మ,శ్రీనివాస్, సలీం,డాక్టర్ కనకదుర్గ, పార్వతి,పోరుమామిళ్ళ విజయలక్ష్మి, భాను ,చెన్న లక్ష్మీ,రోజ్ లిడియా,కాశయ్య, బాలాజీ సింగ్,వైసీపీ ప్రజా ప్రతినిధులు,వైసీపీ కుటుంబ సభ్యులు,మార్కాపురం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇద్దాం..తాటిపర్తి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు పనిచేసిన సంక్షేమ ప్రభుత్వంగా వైఎస్ఆర్సిపి చరిత్రలో నిలిచిందని, సంక్షేమప్రభుత్వానికి మద్దతు ఇద్దామని ఎర్రగొండపాలెం వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని చెన్నంపల్లి, గంజివారిపల్లి,వెంకటాద్రిపాలెం తదితర పంచాయతీలలో తాటిపర్తి సుడిగాలి పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పంచాయతీలలో హాజరైన తాటిపర్తికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. డీజే లతో ,పూలమాలలు, శాలువాలతో ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని రీతిలో కేవలం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. ఆయన చేపట్టిన, చేసిన ప్రతి సంక్షేమ పథకం నేరుగా అర్హులైన పేదల దరికి చేరిందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు ఉన్నాయని, కేవలం పేదల ఉన్నతి కోసం వారి సంక్షేమం కోసం పనిచేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి మాత్రమే అన్నారు. పాదయాత్ర నాడు జగనన్న ప్రతి పేద వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించడానికి నవరత్నాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నూటికి నూరుపాళ్ళు జగనన్న చేపట్టిన ప్రతి పథకం నేరుగా అర్హులైన ప్రతి ఒక్కరి దరి చేరిందన్నారు. గతంలో కొన్ని ప్రభుత్వాలలో చివరికి రేషన్ కార్డు పెన్షన్ కావాలన్నా జన్మభూమి కమిటీల ఆమోదం తప్పనిసరి అని కానీ అటువంటి పద్ధతులు లేకుండానే అర్హులైనవారికి నేరుగా ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి సంక్షేమ పథకం మీ దరి చేర్చే సత్తా మాకు ఉందని చెప్పిన ఏకైక నాయకుడు ఏకైక ప్రభుత్వం జగనన్న మాత్రమే అన్నారు. నియోజకవర్గంలో 1,60,000 మంది ఓటర్లు ఉంటే 1.86 వేల మందికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత మన ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. ఇటువంటి ప్రజారాజ్యక పాలన అందిస్తున్న మన ప్రభుత్వాన్ని ఆదరిద్దామని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహాకూటమి పేరిట పలు పార్టీలు ఏకమై ఒక్కడిపై యుద్ధం ప్రకటించాయని నిజంగా వారికి బలం ఉంటే ఐదు సంవత్సరాల తర్వాత బరిలో నిలుస్తున్నారు ఒంటరిగా పోటీ చేయాలని అలా కాక రాష్ట్రంలోని అన్ని పార్టీలను కలుపుకొని మరి ఒకరిపై రానున్న ఎన్నికల్లో బరిలో నిలుస్తున్నారని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వ వానికి మద్దతు తెలియజేద్దామా లేక కుల ప్రాతిపదికన బరిలో నిలుస్తున్నపార్టీకి మద్దతు తెలియజేద్దామా అంటూ ఆయన ప్రశ్నించారు. ఒకటి మాత్రం వాస్తవమని జరగనున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు న్యాయం వైపు ఉంటారని ఆయన తెలిపారు.. ప్రతిపక్షాలు కౌరవుల వలె అధికారం చేపట్టడానికి అరాచక కార్యక్రమాలను నిర్వహిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నారని కానీ మీకు న్యాయం జరిగితేనే తనను ఆదరించాలని కోరుతున్నారని ప్రజల సైతం రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి కి మద్దతు తెలియజేయాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాలలో ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓట్లు వేసి ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్ రెడ్డి ,గంజివారిపల్లె శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 55,000 మందికి పైగా రిటైర్డ్, సర్వీస్ దేశ సైనికులు ఉండడం గర్వకారణం అన్నారు. రాబోవు ఎన్నికల తర్వాత, మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాజీ సైనికులకు జీవిత బీమా సదుపాయం, సి ఎస్ డి క్యాంటీన్ పర్మినెంట్ భవనం, సైనిక కార్యాలయం, సైనిక స్కూల్, ఇళ్ల స్థలాలు అందించే విషయమై జగన్ మోహన్ రెడ్డికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ప్రజల కోసం పని చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

# ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టి మళ్లీ ప్రజా పాలనను తెచ్చుకుందాం

## - గిద్దలూరు 8 వ వార్డు ప్రచారంలో కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి, సోదరి



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు మున్సిపాలిటీ 8 వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి సతీమణి కల్పన, సోదరిమణులు పద్మ, అరుణ లు ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతీ ఒక్కరినీ కోరారు.ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ, గ్రామాల రూపురేఖలు మార్చిన జగన్ నే మళ్లీ ముఖ్యంత్రి చేసుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టి మళ్లీ ప్రజా పాలనను తెచ్చుకోవాలని ఈ సందర్భంగా 8 వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# అశోక్ రెడ్డి తోనే గిద్దలూరు అభివృద్ధి

## - 14 వ వార్డు ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత అశోక్ రెడ్డి దేనని వారి సతీమణి పుష్పలీల ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని 14వ వార్డు, పి.ఆర్ కాలనీ, అర్బన్ కాలనీలలో ఇంటింటికి తిరిగి టిడిపి జనసేన బిజెపి మ్యానిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం గుండ్లమోటు నుండి పైపులైను ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా చేయడం జరిగిందని నేటికీ అక్కడి నుండే పట్టణంలో నీటి సరఫరా జరుగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదని, వేసవి కాలంలో పట్టణంలో ప్రజలు తాగునీటి సమస్యలతో రోడ్ల పైకి వచ్చి నీటి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పట్టణ ప్రజలంతా ఈ పరిస్థితులను గమనించి నాడు జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకొని,ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే అశోక్ రెడ్డికి మద్దతుగా నిలవాలన్నారు. గిద్దలూరు పట్టణ ప్రజలంతా మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం అభివృద్ధి ఎరిక్షన్ బాబు తోనే సాధ్యం

## - ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గూడూరి చెల్సియా, అజిత్




అగ్ని న్యూస్,దోర్నాల: యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్దే టీడీపీ లక్ష్యమని, యర్రగొండపాలెం అభివృద్ధి ఎరిక్షన్ బాబు తోనే సాధ్యమని డాక్టర్ గూడూరి చెల్సియా, అజిత్ లు తెలిపారు. పట్టణంలోని పాత సినిమా హాల్ వెనుక, హర్ష పబ్లిక్ స్కూల్, కొత్త మసీదు బజార్, శ్రీశైలం బస్టాండ్ నందు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్ లు మంగళవారం ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా, తమ తండ్రి ఎరిక్షన్ బాబు ను ఎమ్మెల్యే గా, మాగుంట శ్రీనివాస రెడ్డిని ఎంపీగా చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. బాబు సూపర్ 6 పథకాలతో ప్రజలకు సంక్షేమ ఫలాలను టీడీపీ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థి సైదా ను గెలిపిద్దాం

## - ఇండియా కూటమి ఉమ్మడి ప్రెస్ మీట్ లో నాయకుల పిలుపు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇండియా కూటమి బలపరిచిన మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ సైదాను గెలిపిద్దామని మంగళవారం మార్కాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఇండియా కూటమి నాయకులు అందేనాసరయ్య ( సిపిఐ) దగ్గుబాటి సోమయ్య ( సిపిఎం) వి. సుదర్శన్ (ఆప్) షేక్ సుభాని ( ఎస్డిపిఐ) షేక్ రెహనాభాను (కాంగ్రెస్) ఇతర ప్రజా సంఘాల నాయకులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బిజెపి మోడీ పాలనలో దేశం అల్లకల్లోలం అయిందని, పేదలు మరింత పేదలుగా మారి పోయారన్నారు.ఈ దేశ సంపద మొత్తాన్ని నలుగురికి అప్పగించే పనిని మోడీ చేపట్టారని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రధాన ప్రతిపక్షాలు, అధికారపక్షం మోడీకి తొత్తులుగా మారి రాష్ట్ర విభజన సందర్భంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాశారని వారు తీవ్రంగా విమర్శించారు. దేశంలో మోడీ పాలన రాష్ట్రంలో జగన్ పాలన పోవాలంటే ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ సైదా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మార్కాపురం జిల్లా సాధనకు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా అన్ని రాజకీయ పక్షాలను, ప్రజా సంఘాలను కూడగట్టి 65 రోజులు పాటు నీర్విరామమైన పోరాటం చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మార్కాపురం నియోజకవర్గంలో వందలాది ప్రభుత్వ భూములు చెరువులు,వాగులు, వంకలు కబ్జాకు గురి అయితే కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడి 32 మంది రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖ అధికారులను , భూ కబ్జాదారులను, సస్పెండ్ చేయించి జైలుకు పంపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. తనను గెలిపిస్తే మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని , ప్రజలకు సేవకునిలా పని చేస్తానని ఆయన అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ నాయకులు కోడూరి వెంకటరత్నం, షేక్ ఖాసిం, సిపిఎం నాయకులు డి. రఫీ, గుమ్మా బాల నాగయ్య, రూబెన్, రాజు, నన్నేసా, నాగరాజు, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు నిసినం ఇమ్మానియేల్ , పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా జిలాని, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు జీవయ్య, పొదిలి మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పఠాన్ నూరుల్లా ఖాన్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన పల్లె పుల్లారెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు పట్టణానికి చెందిన 10వ వార్డు వైసిపి యువ నాయకులు పల్లె పుల్లారెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారిని టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని పార్టీ లో చేరిన వారు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# జగనన్న పాలన వైపే ప్రజలు మొగ్గు

## ఎమ్మెల్యే సతీమణి కల్పనా రెడ్డి ,,సోదరి పద్మావతి లు



అగ్ని న్యూస్, గిద్దలూరు:జగనన్న పాలన వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే సతీమణి కల్పనా రెడ్డి సోదరి పద్మావతి లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గిద్దలూరు మున్సిపాలిటీ లోని 9వ వార్డ్ లో గడప గడపకు వెళ్ళి మీ అందరి ఆదరణను కుందురు నాగార్జున రెడ్డి  మీద ఉంచాలని కోరారు. అలాగే గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను గడప గడపలో వివరిస్తూ అందరి ఆశీర్వాదాలు కోరారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ముద్దర్ల లక్ష్మీదేవి, వైఎస్ఆర్ సీపీ నాయకులు ముద్దర్ల శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ది రామకృష్ణ , మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మస్తాన్ వలి మొదలైన వారు పాల్గొన్నారు.

# 19 న గూడూరి ఎరిక్షన్ బాబు నామినేషన్ దాఖలు




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఈ నెల 19 న నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా గూడూరి ఎరిక్షన్ బాబు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ కూటమి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. 19 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు యర్రగొండపాలెం పట్టణంలో భారీ ర్యాలీగా బయలుదేరి రిటర్నింగ్ కార్యాలయం నందు నామినేషన్ దాఖలు చేస్తానని నియోజక వర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే అశోక్ రెడ్డి లక్ష్యం

## - అశోక్ రెడ్డి తనయుడు దివ్యేష్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించడమే అశోక్ రెడ్డి లక్ష్యమని వారి తనయుడు దివ్యేష్ ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళ వారం గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి తనయుడు దివ్యేష్ రెడ్డి మంగళవారం బేస్తవారిపేట మండలం, పివి పురం గ్రామంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు, అవ్వ తాతలను కలిసి టిడిపి జనసేన బిజేపి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ఉద్యోగుల సంఘం వైస్ చైర్మన్ గా తిరుమల నాయుడు

అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నారు తిరుమల నాయుడును ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ ఉద్యోగస్తుల వైస్ చైర్మన్ గా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రం అందజేయడం జరిగింది. నారు తిరుమల నాయుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అనతి కాలంలోనే చేస్తున్న సేవలను ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ  మాజీ ఉద్యోగస్తుల చైర్మన్ రోహిత్ చౌదరి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నారు తిరుమల నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మీద నమ్మకంతో రాష్ట్ర స్థాయిలోని ఇంత పెద్ద బాధ్యతను అప్పగించారని  ఏ పి లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా వెనకబడిపోయిందని రాష్ట్రం బాగుండాలన్నా ఆంధ్రప్రదేశ్ విభజన హామీలన్నీ నెరవేర్చాలంటే ,ప్రత్యేక హెూదా రావాలన్నా, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా , ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలన్న,నిరుద్యోగ సమస్య రూపు మాపాలంటే, రైతులందరూ ఆనందంగా ఉండాలంటే ,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి  వారి సంక్షేమం, గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలిపారు. అనంతరం మాజీ ఉద్యోగస్తుల చైర్మన్ రోహిత్ చౌదరికి ,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కు ,ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్ కు ,ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# రోగ నిరోధక శక్తిని పెంపొందించే దివ్య ఔషదం స్వర్ణామృత ప్రాసన మందు

## 6 నెలల నుండి 16 సంవత్సరాల పిల్లలకు అందించిన డాక్టర్ చప్పల్లి కనకదుర్గ




అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని శ్రీ ఆమలక లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి సూచనల మేరకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం చిన్నారులకు ఒక అపురూప రోగ నిరోధక శక్తి వర్ధక స్వర్ణామృత ప్రాసన మందును అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, సత్యం హాస్పిటల్ అధినేత డాక్టర్ కృష్ణారెడ్డిలు పాల్గొని చిన్నారులకు స్వర్ణామృతాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృతం ఇవ్వబడునని, పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు ఇది ఒక సువర్ణ అవకాశమని అన్నారు. స్వర్ణప్రాసనం ప్రాచీన కాలం నాటి శిశు సంస్కారంలో ఒకటని ఇది పిల్లల మేధాశక్తి బలాన్ని కూడా పెంపొందించుతుందని అన్నారు. పిల్లలకు ముందు ముందు రాబోయే వ్యాధులనుండి కాపాడుకునేందుకు స్వర్ణామృత ప్రాసన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ మందును నెలకు ఒకసారి చొప్పున 21 నెలలు అందించాలని అన్నారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున మందు పంపిణీ చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస్ తరంగిణి సభ్యులు నారు లీలావతి, గొలమారి హరిత, కందుల సరస్వతి, గోలమారి రాజేశ్వరి, పునుగోటి ధనలక్ష్మి, యోగి రెడ్డి, పాలెం చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి

## టీడిపి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి రమణ



అగ్ని న్యూస్, గిద్దలూరు: నియోజకవర్గం లోని బేస్తవారిపేట పట్టణానికి చెందిన దోమల వెంకటరమణ, హనుమంతుల. వెంకటసుబ్బయ్య,దుస్సా, చంద్రమౌలి, అంకిరెడ్డి, సత్తార్ లు టిడిపిని వీడారు. మంగళవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు ఈ సందర్భంగా కృష్ణమోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు కొండ రఘునాథ రెడ్డి, జెఏసి కన్వీనర్ శర్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు బొంత లక్ష్మణ్, కార్యక్రమంలో వైస్సార్సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# 30 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 17 వ వార్డులో వైసీపీకి చెందిన 30 కుటుంబాలు నియోజవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోచేరారు. పార్టీలో చేరిన వారిలో మార్కాపురం పట్టణ 52 బూత్ వైసిపి కన్వీనర్ ఎస్.కె మహబూబ్ బాషా, షేక్ సుభాని, పెయింటర్ భాష, షేక్ కాజా, షేక్ రసూల్, షేక్ జీలు, పి నాగార్జున రెడ్డి, పి శ్రీనివాసరెడ్డి, షేక్ నన్నే భాష, దుగ్గి వెంకటేశ్వర రెడ్డి, దుగ్గి కొండారెడ్డి, దుగ్గి శివారెడ్డి, దుగ్గి శ్రీనివాస రెడ్డి, బోగాని నాగయ్య, జోగి ప్రసాదు, కే వెంకటనారాయణ, షేక్ షేక్షావలి, షేక్ ఇర్ఫాన్, షేక్ మహబూబ్ బాషా, షేక్ మోదిన్సా, షేక్ ఖాదర్ బాషా, బాలకోటి ఆంజనేయులు, షేక్ జాకీర్, షేక్ అల్లాబక్ష, సయ్యద్ సికిందర్ భాష తదితర 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

# వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం



## - సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో కొత్త వెలుగులు

అగ్ని న్యూస్, గిద్దలూరు: వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, జగన్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. నవరాత్నాల పేరుతో నవ మోసాలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. గిద్దలూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా 13వ రోజు అర్ధవీడు మండలంలోని అచ్చంపేట, బొల్లుపల్లె, పాపినేనిపల్లె, అంకభూపాలెం, నారంపల్లి, అర్ధవీడు, చీమలేటిపల్లె, దొనకొండ, వీరభద్రాపురం, కొత్తూరు, అయ్యవారిపల్లె, చింతమల్లెలపాడు, చిన్నకందుకూరు, పెద్దకందుకూరు, శంఖారాపురం, మొహిద్దిన్ పురం, భోగోలు గ్రామాలలో పర్యటించిన అశోక్ రెడ్డికి ప్రతీ గ్రామంలో మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలుకుతూ ప్రజలు బ్రహ్మరధం పట్టారు. గ్రామాల్లోని టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు, వృద్దులు, ప్రతి ఒక్కరిని కలిసి ప్రేమతో పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటనను కొనసాగించారు. మే 13 న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. గతంలో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో నియోజకవర్గం పై ఎంతో మమకారంతో ప్రతిగ్రామంలో సిమెంట్ రోడ్లు వేశానత్రాగునీటి సమస్యను పరిష్కరించానని నియోజకవర్గం అంటే నా సొంత గ్రామమనే బాధ్యత, నియోజవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులనే మమకారం తనకు ఎల్లప్పుడూ ఉంటుందని, ఆ బంధంతోనే తాను గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీని నియోజకవర్గంలోనే ప్రజల మధ్యనే నివాసం ఉన్నానని తాను ఎక్కడికి వెళ్లలేదని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలు మీ ఇంటి బిడ్డకు, పక్క నియోజకవర్గానికి చెందిన వ్యక్తికీ మధ్య జరిగే ఎన్నికలు అని, ప్రతి ఒక్కరూ తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండల తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అనుమతి లేని యూరియా స్వాధీనం

అగ్ని న్యూస్, కొమరోలు:ఎలక్షన్ తనిఖీలలో భాగంగా మండలం లోని అల్లినగరం చెక్ పోస్ట్ వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం అనుమతి లేకుండా రవాణా అవుతున్న యూరియా లారీ ని అదుపులోకి తీసుకున్నారు. గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్,తనిఖీలు నిర్వహిస్తుండగా, పిడుగురాళ్ల నుండి కర్ణాటక వెళ్తున్న ఎటువంటి కొనుగోలు రసీదులులేనటువంటి 29.7 టన్నుల క్రిబ్కో కంపెనీ కి చెందిన యురియా లోడు వెళుతుండగా ,స్వాధీన పరుచుకుని దగ్గరలో ఉన్న అల్లినగరం రైతు భరోసా కేంద్రం గోడౌను నందు భద్రపరచారు.తర్వాత కోమరోలు మండల వ్యవసాయ అధికారి రాజశ్రీ కి సమాచారం అందించి 6ఎ కేసు బుక్ చేసి తదుపరి చర్యల నిమిత్తం జెసి కోర్టుకి ఫైల్ సమర్పించవలెనని సూచించారు.

# సిద్దవరంలో ఇంటింటికి మన కందుల



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: కందుల విష్ణున్ష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని సిద్ధవరం గ్రామంలో ఇంటింటికి మన కందుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల తెలుగుదేశం నాయకులు, సిద్దవరం గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# దొంగలు హల్చల్..గాయపడ్డ భార్యాభర్తలు



అగ్ని న్యూస్,అర్ధవీడు: మండలంలోని మొహిద్దీన్ పురంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు.గ్రామంలో 2 గంటల సమయంలో గొర్రెల దొంగతనానికి వచ్చిన దొంగలు గొర్రెలు కాస్తున్న దంపతులపై దాడి చేశారు. ఈ దాడిలో గొర్రెల కాపరికి స్వల్ప గాయాలు కాగా.. భార్యకు తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మంగళగిరి హాస్పిటల్ కు తరలించారు.




# వైసీపీలో చేరిన టీడీపీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మహబూబ్ బేగ్



అగ్ని న్యూస్, బేస్తవారపేట: గిద్దలూరు నియోజకవర్గం లోని బెస్తవారిపేట పట్టణ నికి చెందిన, మాజీ కో ఆప్షన్ మెంబర్ మహబూబ్ బేగ్ , పఠాన్ ఉస్మాన్ ఖాన్, అలీమ్ బేగ్, అజీజ్ బేగ్ లు టిడిపిని వీడారు. మంగళవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి కృష్ణమోహన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు నెంబర్ వన్ బాషా, ఇర్ఫాన్ పాల్గొన్నారు

# కంబాలపాడు లో కదం తొక్కిన వైకాపా నాయకులు



అగ్ని న్యూస్, పొదిలి: మండలంలోని కంబాలపాడు ఎస్సీ కాలనీలో మంగళవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష, ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మా మామ అన్నా రాంబాబు ను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. రాష్ట్రం లో సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే జగనన్న ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)